

శ్రీ రాజా రంగయప్పారావు బహద్దరుగారు



3. శ్రీ రాజా వేంకటజగన్నాథ అప్పారావు బహద్దరుగారు. వీరు తండ్రిగారు సజీవు లయి యుండఁగనే హైదరాబాదులో కాలము చేసినారు. వీరు ప్రబలబలాఢ్యు లని శూరు లని ఖ్యాతి పొందిరి. వీరు వివాహము కాకపూర్వమె గతించినందున ఎస్టేటులో భాగము పంచుకొనియుండ లేదు



బహద్దరుగారి జ్యేష్ఠపుత్రు లైన శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరుగారిని 1902-వ సం. లో దత్తత చేసికొనియున్నారు. వీరు మైనరు అగుటచేత ఎస్టేటు ఇంకను కోర్టాఫ్ వార్డ్సువారి క్రింద నున్నది. వీరికి నిడుదవోలు ఎస్టేటులో మూడవ భాగమే గాక మేడూరు ఎస్టేటులో రెండవ వంతు కూడ మిర్జాపురము జమీందారుగారితో పాటు ఇయ్యఁగలందులకు ప్రీవీ కవున్సిలువారు తీర్మాన మిచ్చియున్నారు. శ్రీ మైనరు రాజాగారు రాఁబోవు ఏప్రియలు 29-వ తేదీని మేజరు అయ్యెదరు.



4. శ్రీ రాజా వేంకటనరసింహ అప్పారావు బహద్దరుగారు. వీరు మిర్జాపురము ఎస్టేటు జమీందారుగారు. 1881-వ సంవత్సరమందు ఎస్టేటును భాగించి తమ యాఱవ భాగము నిప్పించవలసినదిగా వ్యాజ్యము తెచ్చి, ప్రీవీ కవున్సిలులో తుదకు జయమును పొందినవారు